తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
16 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 188
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com


ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ

## ॥ శ్రద్ధాంజలి ॥



మా నాన్న గారికి
భక్తిపూర్వక నివాళిగా...

# పెద్దకర్మ

16-4-2026, గురువారం

స్వస్తశ్రీ పరాభవ నామ సంవత్సర
చైత్ర శుద్ధ చవితి

**స్థలం**

గ్రామం: పత్తిపాక
మండలం: శాయంపేట
జిల్లా: హన్మకొండ

## చెన్న లక్ష్మీనారాయణ

రిటైర్డ్ టీచర్

**కుమారులు, కోడళ్లు**

- చెన్న రాధాకృష్ణ - సుజాత
- చెన్న రామకృష్ణ - బిన్సీ (దేవిప్రియ)

**కూతుర్లు - అల్లుళ్లు**

- మురహరి వెంకటస్వామి - అరుంధతి
- ముత్యాల దేవేందర్ - రాజరాజేశ్వరి
- శ్రీగాధ నర్సింహారావు- సరిత
- తూముల ప్రభాకర్ - మాధవిలత

- మనవలు మరియు మనువరాండ్లు

**సహపంక్తి భోజనం** మధ్యాహ్నం 12:30

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
16 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 188
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



### చారిత్రక సంపదకు
## పూర్వవైభవం

- పర్యాటక రంగ అభివృద్ధిపై మంత్రి జూపల్లి సమీక్ష
- కుతుబ్ షాహీ టూంబ్స్ నుండి గోల్కొండ వరకు రోప్‌వే ప్రాజెక్ట్
- కటోరా హౌస్ పునరుద్ధరణ.. వారంలోగా పెండింగ్ పనులు ప్రారంభం
- గోల్కొండ సమీపంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్

హైదరాబాద్, ఏప్రిల్ 15(తరంగాలు ప్రతినిధి): తెలంగాణలోని చారిత్రక కటడాలు వారసత్వ సంపదను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యమని రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి సెవెన్ టూంబ్స్ (కుతుబ్ షాహీ సమాధులు), కటోరా హౌస్ మరియు కేబీ మ్యూజియం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి ➤ మిగతా 2వ పేజిలో..

## నిప్పుల కొలిమి



- తెలంగాణ లో భానుడి భగభగ
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. రానున్న మూడు రోజులు గడ్డుకాలమే
- నిజామాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత
- ఎండల ధాటికి అల్లాడుతున్న రాష్ట్రం.. జాగ్రత్తలు తప్పనిసరి

హైదరాబాద్, ఏప్రిల్ 15(తరంగాలు ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగభగలాడుతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 43 డిగ్రీల మార్కును దాటగా, రానున్న మూడు రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మరియు హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉంది. ఎండ తీవ్రతతో పాటు వడగాలులు కూడా తోడవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాబోయే 72 గంటల పాటు రాష్ట్రంలో వడగాల్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. వడగాలులు వీచే అవకాశం ఉన్న జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గర్భిణులు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు ➤ మిగతా 2వ పేజిలో..

## డీలిమిటేషన్‌పై సీఎం స్పందించాలి: వైఎస్ షర్మిల



- 2011 జనాభా ఆధారిత ప్రక్రియపై ఆందోళన
- ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతుందన్న విమర్శ
- ఏకగ్రీవంగా వ్యతిరేకించాలని పిలుపు

అమరావతి, ఏప్రిల్ 15 కేంద్రం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత డీలిమిటేషన్ ప్రక్రియపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, రాజకీయ మరియు ఆర్థిక భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాస్తూ, డీలిమిటేషన్ అంశాన్ని అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. ఈ ప్రతిపాదన వల్ల ఆంధ్రప్రదేశ్ తన స్వరాన్ని ➤ మిగతా 2వ పేజిలో..

## భూసేకరణ నిలిపివేసే వరకు
## పోరాటం ఆగదు




- పరిగి ఇండస్ట్రియల్ కారిడార్‌పై రైతుల ఆందోళన
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు
- బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ధర్నా
- కవిత, విశారదన్‌పై పోలీసులతో వాగ్వాదం
- రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్న హెచ్చరిక

వికారాబాద్, ఏప్రిల్ 15 (తరంగాలు ప్రతినిధి): వికారాబాద్ జిల్లా పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను నిర్బంధంగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట నడి ఎండలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
ఈ ఆందోళనకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ హాజరై మద్దతు తెలిపారు. పోలీసులు ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కవిత, విశారదన్‌లతో వాగ్వాదం చోటుచేసుకుంది.
ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో చిన్న, సన్నకారు రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కల్లాపూర్, రాపోల్, భట్ల చందారం వంటి గ్రామాల్లో ➤ మిగతా 2వ పేజిలో..


### సముద్ర మార్గంలో అక్రమ రవాణాపై
## ఉక్కుపాదం



- బంగ్లాదేశ్ నుండి వస్తున్న రెండు బోట్ల స్వాధీనం
- రూ. 1.65 కోట్ల విలువైన పోక చెక్కల సీజ్
- తీర ప్రాంత భద్రతపై నిరంతర నిఘా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 భారత సముద్ర సరిహద్దుల ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భారత కోస్ట్ గార్డ్ మరో భారీ విజయాన్ని సాధించింది. బంగ్లాదేశ్ నుండి ➤ మిగతా 2వ పేజిలో..

## బీహార్ ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణం



- నితీశ్ రాజీనామాతో రాజకీయ మలుపు
- అనుభవజ్ఞులతో కొత్త ప్రభుత్వం ప్రారంభం

పాట్నా, ఏప్రిల్ 15 (తరంగాలు ప్రతినిధి): బీహార్ రాజకీయాల్లో చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీజేపీ సీనియర్ నేత ➤ మిగతా 2వ పేజిలో..

## ఆవిరి ఇంజన్ల నుంచి వందే భారత్ వరకు



- భారతీయ రైల్వేల అద్భుత ప్రస్థానం
- 1853లో మొట్టమొదటి రైలు ప్రయాణం చారిత్రక మైలురాళ్లు
- ఆధునిక సాంకేతికతతో మారుతున్న రైల్వే ముఖచిత్రం
- 100 శాతం విద్యుదీకరణ బుల్లెట్ రైలు దిశగా అడుగులు

డెస్క్, ఏప్రిల్ 15 (తరంగాలు ప్రతినిధి): భారతీయ రైల్వే చరిత్ర 1853 ఏప్రిల్ 16న ముంబై నుండి థానే వరకు నడిచిన మొట్టమొదటి రైలుతో ప్రారంభమైంది. అప్పట్లో సాహిబ్, సింధ్, సుల్తాన్ అనే మూడు ఆవిరి ఇంజన్లతో కేవలం 34 కిలోమీటర్ల మేర సాగిన ఈ ప్రయాణం నేడు 70,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. 1925లో దేశంలో తొలిసారిగా విద్యుత్ రైలు ప్రవేశపెట్టడం, 1951లో రైల్వేల జాతీయీకరణ వంటివి కీలక మలుపులు. శతాబ్ద కాలం పాటు దేశవాళీ రవాణాకు వెన్నెముకగా నిలిచిన ఆవిరి ఇంజన్ల స్థానంలో 1960ల నుండి డీజిల్ విద్యుత్ ఇంజన్లు ప్రాచుర్యంలోకి వచ్చాయి, తద్వారా ప్రయాణ వేగం సామర్థ్యం గణనీయంగా పెరిగాయి. గడిచిన పది సంవత్సరాల్లో భారతీయ రైల్వే సాంకేతిక పరంగా సరికొత్త పుంతలు తొక్కింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారైన 'వందే భారత్' ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశీయ రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయి. గంటకు 160 నుండి 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు ప్రయాణికులకు విమాన తరహా అనుభూతిని అందిస్తున్నాయి. తాజాగా 2026 ప్రారంభంలో వందే భారత్ స్లీపర్ కోచ్‌లు కూడా పట్టాలెక్కడం విశేషం. దీనితో పాటు అమృత్ భారత్ రైళ్ల ద్వారా సామాన్య ప్రయాణికులకు కూడా ఆధునిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరిణామాలు భారతీయ రైల్వేను అంతర్జాతీయ ప్రమాణాలకు చేరువ చేశాయి.
పర్యావరణ హితమైన రవాణా దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ 100% విద్యుదీకరణ' ప్రాజెక్టు 2026 నాటికి తన లక్ష్యాన్ని దాదాపు చేరుకుంది. ప్రస్తుత నివేదికల ప్రకారం, దేశంలోని ప్రధాన బ్రాడ్ గేజ్ మార్గాల్లో సుమారు 99.4 శాతం విద్యుదీకరణ పూర్తయింది. ఇది ➤ మిగతా 2వ పేజిలో..



## మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు

- ఎర్రవెల్లి నివాసంలో కేటీఆర్, హరీశ్ రావులతో కేసీఆర్ కీలక భేటీ
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదు
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ వేడుకల నిర్వహణపై దిశానిర్దేశం

హైదరాబాద్, ఏప్రిల్ 15 (తరంగాలు ప్రతినిధి): భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ మరియు నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన వైఖరిని స్పష్టం చేశారు. బుధవారం ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులతో ➤ మిగతా 2వ పేజిలో..

## నిప్పుల కొలిమి

➢ మొదటి పేజీ తరువాయి

లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది.

వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

## చారిత్రక సంపదకు పూర్వవైభవం

➢ మొదటి పేజీ తరువాయి

పనులను పరిశీలించిన మంత్రి, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కుతుబ్ షాహీ టూంబ్స్ ఆవరణలో జరుగుతున్న పరిరక్షణ పనులపై మంత్రి అసహనం వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పట్టాలెక్కించాలని సూచించారు. వారంలోగా మిగిలిన అన్ని పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించారు. పర్యాటకుల సౌకర్యార్థం కుతుబ్ షాహీ టూంబ్స్ నుండి గోల్కొండ కోట వరకు ప్రతిపాదించిన రోప్‌వే ప్రాజెక్ట్ పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. 450 ఏళ్ల చరిత్ర కలిగిన కటోరా హౌస్ జలవనరు ప్రస్తుతం చెత్తాచెదారంతో నిండి ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిసరాల్లోని వ్యర్థాలను వెంటనే తొలగించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోల్కొండ సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం పాతబస్తీలోని లాడ్ బజార్ తరహాలో ఒక అత్యాధునిక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇది స్థానిక కళాకారులకు మరియు వ్యాపారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేబీ మ్యూజియం అభివృద్ధిపై కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మ్యూజియం ఆవరణలో ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేయాలని, తద్వారా పర్యాటకులకు మన సంస్కృతిని పరిచయం చేయవచ్చని తెలిపారు. మ్యూజియం భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని, పోలీస్ శాఖ సహకారంతో ఆక్రమణలను తొలగించి పర్యాటక పరంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. చారిత్రక కట్టడాల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ తరాలకు మన చరిత్రను అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. గోల్కొండ మరియు పరిసర ప్రాంతాలను ఒక ఇంటిగ్రేటెడ్ టూరిజం సర్క్యూట్‌గా మారుస్తామని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, పురావస్తు శాఖ ప్రతినిధులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు. మంత్రి ఆదేశాలతో రానున్న రోజుల్లో గోల్కొండ పరిసర ప్రాంతాలు సరికొత్త రూపురేఖలను సంతరించుకోనున్నాయి.

## భూసేకరణ నిలిపివేసే వరకు పోరాటం ఆగదు

➢ మొదటి పేజీ తరువాయి

రైతుల భూములను పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు.

సుమారు 1200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటున్నారని, అందులో ఎక్కువ భాగం అసైన్డ్ భూములేనని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములు కూడా ఇందులో ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతులకు మరో మార్గం లేకుండా పరిస్థితి తీసుకువస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కవిత అన్నారు. మద్దతు ధర, రుణమాఫీ, ఎరువుల కొరత వంటి సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. బలవంతపు భూసేకరణను నిలిపివేసే వరకు పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు. రైతుల హక్కుల కోసం జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఎప్పటికప్పుడు అండగా ఉంటాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమమే మార్గమని పిలుపునిచ్చారు.

## డీలిమిటేషన్‌పై సీఎం స్పందించాలి: వైఎస్ షర్మిల

మాత్రమే కాదు, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఉన్న ఈ డీలిమిటేషన్ ప్రతిపాదనను బహిరంగంగా వ్యతిరేకించాలని సీఎం చంద్రబాబును కోరారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 లోక్‌సభ, 11 రాజ్యసభ సభ్యులను పార్టీ భేదాలు లేకుండా ఏకతాటిపైకి తీసుకువచ్చి, పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అన్ని పార్టీలూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల సూచించారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరించే తీర్మానం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాకుండా ప్రజల హక్కులను కాపాడే రాజ్యాంగ బాధ్యతగా చూడాలని షర్మిల స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు

➢ మొదటి పేజీ తరువాయి

ఆయన సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలతో పాటు పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులపై క్షుణ్ణంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూనే, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది బీఆర్ఎస్ పార్టీ సుదీర్ఘ కాలపు డిమాండ్ అని కేసీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే అసెంబ్లీలో దీనిపై ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఆయన వివరించారు. ఈ బిల్లుకు తమ పార్టీ ఎంపీలు బేషరతుగా మద్దతు తెలుపుతారని ప్రకటించారు. మహిళా సాధికారత దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని అభివర్ణించిన ఆయన, సామాజిక న్యాయం పాటించే ఏ బిల్లుకైనా బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

అయితే, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండుతున్న ఎండల దృష్ట్యా సభలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ భేటీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## ఆవిరి ఇంజన్ల నుంచి వందే భారత్ వరకు

➢ మొదటి పేజీ తరువాయి

డీజిల్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, రైల్వే నిర్వహణ ఖర్చులను భారీగా ఆదా చేస్తోంది. 2030 నాటికి 'నెట్ జీరో కార్బన్ ఎమిటర్'గా ఎదగాలన్న లక్ష్యంతో సౌర పవన విద్యుత్ వినియోగాన్ని కూడా రైల్వే శాఖ పెంచింది. ఈ గ్రీన్ రైల్వే చొరవ వల్ల దేశ ఇంధన భద్రత మరింత బలపడనుంది. భారతీయ రైల్వేలో మరో భారీ మార్పు ఏమిటంటే 'కవచ్' అనే స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ. రైళ్ల మధ్య ఢీకొనే ప్రమాదాలను నివారించడానికి అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నారు. దీనితో పాటు కృత్రిమ మేధస్సు సహాయంతో రైల్వే నిర్వహణ, ట్రాక్ ల పరీక్ష మరియు ప్రయాణికుల సేవలలో పారదర్శకతను పెంచుతున్నారు. 2026లో రైల్వే శాఖ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో 52 వారాల్లో 52 సంస్కరణలను అమలు చేస్తోంది. దీని ద్వారా డిజిటల్ రిజర్వేషన్లు, టికెట్ బుకింగ్‌లో మార్పులు స్టేషన్ల ఆధునీకరణ వంటి అంశాల్లో సామాన్యులకు మరిన్ని వెసులుబాట్లు లభిస్తున్నాయి. 173 ఏళ్ల క్రితం ఆవిరి ఇంజన్ల 'ఛుక్ ఛుక్' శబ్దంతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టు వరకు చేరుకుంది. అత్యాధునిక సాంకేతికత, వంద శాతం విద్యుదీకరణ, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా భారతీయ రైల్వే గమనం సాగుతోంది. ఒకప్పుడు కేవలం రవాణా సాధనంగా ఉన్న రైలు, నేడు దేశ ప్రగతికి ప్రతిరూపంగా మారింది. డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా రైల్వే సేవలు సామాన్యుడికి మరింత చేరువవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు మరియు అత్యాధునిక రైళ్లతో భారతీయ రైల్వే ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవబోతోంది. ఈ చారిత్రక ప్రస్థానం ప్రతి భారతీయుడికి గర్వకారణం.

## సముద్ర మార్గంలో అక్రమ రవాణాపై ఉక్కుపాదం

అక్రమంగా పోక చెక్కలను తరలిస్తున్న రెండు భారతీయ చేపల వేట బోట్లను కోస్ట్ గార్డ్ నౌక 'అమోగ్' మంగళవారం విజయవంతంగా అడ్డుకుంది. దేశ ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని ఈ ఆపరేషన్ ద్వారా అధికారులు స్పష్టమైన సంకేతాలు పంపారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 35,000 కిలోల నిషేధిత పోక చెక్కలను కోస్ట్ గార్డ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 1.65 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. పక్కా సమాచారంతో, పకడ్బందీ ప్రణాళికతో చేపట్టిన ఈ గాలింపు చర్యల్లో అక్రమ రవాణా దారులు పట్టుబడ్డారు. సముద్ర మార్గంలో నిరంతరం నిఘా ఉంచడం మరియు ఆపరేషనల్ రెడీనెస్‌తో ఉండటం వల్లే ఈ పట్టుబాటు సాధ్యమైందని కోస్ట్ గార్డ్ వర్గాలు వెల్లడించాయి.

సముద్ర సరిహద్దుల్లో అనుమానిత బోట్ల కదలికలపై కోస్ట్ గార్డ్ నౌక అమోగ్ నిశితంగా నిఘా పెట్టింది. బంగ్లాదేశ్ సరిహద్దుల నుండి వస్తున్న ఈ బోట్లను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, భారీ ఎత్తున పోక చెక్కల బస్తాలు బయటపడ్డాయి. వీటికి సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో బోట్లను సీజ్ చేసి, అందులోని సిబ్బందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న సూత్రధారుల కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు.

భారతదేశ సముద్ర సరిహద్దులను మరియు ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంలో కోస్ట్ గార్డ్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అధికారులు తెలిపారు. తీర ప్రాంత భద్రతకు సంబంధించి వివిధ భాగస్వామ్య పక్షాలతో సమన్వయం చేసుకుంటూ, చొరబాట్లు మరియు స్మగ్లింగ్‌ను అరికట్టడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'వయం రక్షామః' (మేము రక్షిస్తాము) అనే నినాదంతో నిరంతరం సముద్ర జలాల్లో పహారా కాస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవలి కాలంలో సముద్ర మార్గాల్లో స్మగ్లింగ్ ముఠాల ఆగడాలు పెరుగుతున్న నేపథ్యంలో కోస్ట్ గార్డ్ తన నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. డ్రోన్లు మరియు అధునాతన రాడార్ల సహాయంతో అనుమానిత నౌకలను గుర్తిస్తున్నారు. దేశ రక్షణలో మరియు ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే అక్రమ రవాణాను అడ్డుకోవడంలో తాము వెనకడుగు వేయబోమని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సీజ్ చేసిన సరుకును తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖలకు అప్పగించారు.



## బీహార్ ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణం

➢ మొదటి పేజీ తరువాయి

సామ్రాట్ చౌదరి రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జేడీయూ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యక్ష నాయకత్వానికి మార్గం సుగమమైంది. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### తలపాగా శపథం నెరవేర్చుకున్న సామ్రాట్

1990లో రాజకీయాల్లోకి ప్రవేశించిన సామ్రాట్ చౌదరి, 1999లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 నుంచి బీజేపీలో కీలక నేతగా ఎదుగుతూ వచ్చారు. నితీశ్ కుమార్ బీజేపీతో విడిపోయి మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సమయంలో, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సామ్రాట్ చౌదరి ఒక శపథం చేశారు. నితీశ్‌ను సీఎం పదవి నుంచి దించేంత వరకు తన తలపాగా (మురైఠా) తీయనని ప్రతిజ్ఞ చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ శపథాన్ని నెరవేర్చుకున్నారు.

### అనుభవజ్ఞులైన డిప్యూటీ సీఎంలు

నూతన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇద్దరూ పరిపాలనలో అనుభవజ్ఞులు. ముఖ్యంగా విజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు 'కోసీ ప్రాంత రాజకీయ చాణక్యుడు' అనే పేరుంది. 1990 నుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న ఆయన, విద్యుత్ రంగంలో అభివృద్ధితో ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. సామ్రాట్ చౌదరి నాయకత్వంలో ఈ అనుభవజ్ఞులైన నేతలతో కూడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ఎలా ముందుకు తీసుకెళ్తుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.


## బెంగళూరుకు చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం

- ఆదిచుంచనగిరి మఠ కార్యక్రమానికి హాజరు
- సీఎం సిద్ధరామయ్య ఆత్మీయ ఆహ్వానం



బెంగళూరు, ఏప్రిల్ 15 : ఆదిచుంచనగిరి మఠ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు బెంగళూరుకు చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆత్మీయంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బెంగళూరు విమానాశ్రయంలో ప్రధాని మోదీకి అధికారిక స్వాగతం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం సిద్ధరామయ్య స్వయంగా హాజరై ప్రధానికి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదిచుంచనగిరి మఠంలో నిర్వహించనున్న కార్యక్రమం కోసం ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సామాజిక అంశాలపై ఆయన ప్రసంగించే అవకాశం ఉందని సమాచారం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కృష్ణ బైరే గౌడ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలినీ రజనీష్ కూడా పాల్గొన్నారు. ప్రముఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ముఖ్య ప్రదేశాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ పర్యటన ద్వారా కేంద్ర-రాష్ట్ర సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆదిచుంచనగిరి మఠ కార్యక్రమం రాష్ట్రంలో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# 17 వ తారీకు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**టీజీఈ జెఏసి ఖమ్మం**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి కి జెడ్ ఎస్ జైపాల్,మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమవేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా 17వ తారీకు మధ్యాహ్నం భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి,వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో టీజీఈ జెఏసి భాగస్వామ్య సంఘాలు అందరూ పెద్ద ఎద్దుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో , టి ఆర్ ఈ ఎస్ ఎ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టి ఎస్ యు ఎఫ్ అధ్యక్షులు ఎస్ కే. రంజాన్, టి జి ఓ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టి ఎన్ జి ఓస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోణార్, ఎస్ జీ పీ ఎ అధ్యక్షులు పరిష పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్( టీజీఆర్ఈఎ) ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ, పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే.అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఉచిత వైద్యాశిబిరం






**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15,(తరంగాలు)** భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఫాదర్ కొలంబో మరియు శ్రీ ఉదయ్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది మెడికేర్ కార్డియో ఎండి డాక్టర్ భగీరథ సహకారం మరియు వైద్యులు డాక్టర్ ఎన్ చందన డాక్టర్ శాంతి డాక్టర్ సంగీత డాక్టర్ శ్రీవాణి డాక్టర్ గాయత్రి ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షురాలు తరాల రాజమణి రాష్ట్ర భారతీయ బౌద్ధమహా సభ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్ వార్డ్ పెద్దలు కడారి కుమార్, ఎరుకల కళావతి,గుజ్జ వినయ్,గుజ్జ సురేందర్ తదితరులు సుమారు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగింది.

# స్కౌట్ విద్యార్థులు హైక్

**హెల్మెట్ తో ఉపాధ్యాయుల ర్యాలీ**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్.15, తరంగాలు:స్కౌట్ అండ్ గైడ్ శిక్షణలో భాగంగా ఫీల్డ్ ట్రిప్ (హైక్) కార్యక్రమం విద్యార్థుల్లో శారీరక దృఢత్వం,నాయకత్వ లక్షణాలు, సహకార భావం పెంపొందించడానికి కేసముద్రం మోడల్ స్కూల్లో స్కౌట్స్ ᴗ గైడ్స్ శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ (హైక్) నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సమీప ప్రాంతాలకు పాదయాత్రగా వెళ్లి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు.ఈ హైక్ ద్వారా విద్యార్థులుసమూహంగా పని చేయడంక్రమశిక్షణ పాటించడంనాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవడంప్రకృతి పరిరక్షణపై అవగాహన



పెంపొందించుకోవడంఅలాగే మార్గమధ్యంలోప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) గురించి ప్రాక్టికల్ శిక్షణమ్యాప్ రీడింగ్, దిశలు గుర్తించడం,క్యాంపింగ్ పద్ధతులు ఓపెన్ జిమ్, వరి పొలం పంట పొలాలు త్రాగునీరు వీటన్నిటిని పరిశీలించారు .విద్యార్థులకు నేర్పబడినాయి.ఈ కార్యక్రమాన్ని స్కౌట్ మాస్టర్స్ యాకయ్య,మరియు ఫిజికల్ డైరెక్టర్ లలిత గైడ్ టీచర్స్ పర్యవేక్షణలో సురక్షితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్, నరసయ్య, నాగరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు చివరగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, ఈ హైక్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.అనంతరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హెల్మెట్ ధరించి జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలి

- సమ్మర్ త్రాగునీటి సరఫరా యాక్షన్ ప్లాన్ ప్రకారం పకడ్ బందీగా చర్యలు తీసుకోవాలి,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 15, తరంగాలు**:బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అధ్యక్షతన సమ్మర్ త్రాగునీటి యాక్షన్ ప్లాన్, కనీస వేతనాల అమలు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లాలోని హ్యాబిటేషన్లను హ్యాండ్ పంపులు సంపులు తదితర త్రాగునీరు అందించే సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని మిషన్ భగీరథ, ఇంట్ర, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, గ్రామపంచాయతీ, జిల్లా ప్రజా పరిషత్, మున్సిపల్ తదితర ఇంజనీరింగ్ విభాగం త్రాగునీటి సరఫరాలో సమన్వయంతో కలిసి పని చేయాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని, అవసరం అయితే వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు,గురువారం నిర్వహించబోయే మండల సభలో గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు,పట్టణంలోని ప్రధాన విద్యాసంస్థలు, ఆస్పత్రులు కాలేజీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరును అందించాలని మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ మిషన్ భగీరథ సిబ్బందిని ఆదేశించారు,గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలలో ఏవైనా తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, స్థానిక వనరుల మేరకు త్రాగునీటిని అందించాలని, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,జిల్లాలో వివిధ విభాగాలు ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ, బిసి, అంగన్వాడి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, మున్సిపల్, తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బందికి ప్రభుత్వ, జిఓ, రూల్స్, సూచనల మేరకు వేతనాలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఇంజనీర్ సురేందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈ ఈ లు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ అధికారులు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, లేబర్ అధికారి, ఉపాధి కల్పన అధికారి రజిత, తదితరులు పాల్గొన్నారు.

# పోలెపాక యాదగిరి ప్రసాద్కు దళితరత్న అవార్డు



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15,(తరంగాలు)**

భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమం లో జయంతి ఉత్సవాల కమిటీ కో - చైర్మన్ దొమ్మాటి సుదర్శన్ బాబు మరియు ఎస్,సి,ఆర్,పి,ఎస్. కో-చైర్మన్ కురుమ మహేందర్ ల యొక్క చేతుల మీదుగా,వరంగల్ జిల్లా ప్రముఖ అంబేద్కరిస్ట్,యంఆర్పిఎస్ తొలి తరం నాయకులు శ్రీ పోలేపాక యాదగిరి ప్రసాద్ కి హైదరాబాద్ రవీంద్ర భారతి లో అంబేద్కర్ జయంతిన జరిగిన కార్యక్రమం లో దళితరత్న అవార్డు ప్రదానం చేసినారు. ఈ సందర్భంగా అయన మిత్రులు,శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపినారు.

# అన్న ప్రసన్న దివాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న సర్పంచ్ మమత

**జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్ 15,(తరంగాలు)**: హిమ్మత్ నగర్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రం 3.లో అన్న ప్రసన్న దివస్ ప్రోగ్రాం ఏర్పాటు జరిగింది.ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువు పుట్టిన ఆరు నెలల తరువాత తల్లీ పాలతో పాటు మంచి పోషకాలు వున్న ఆహారం తినిపిచాలని అది శిశువు ఏదుగుదలకు రోగ నిరోధక శక్తి కి తొడ్పాడు అందిస్తాయి అన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజార్ టీ అనిత,గ్రామ ఉపసర్పంచ్ రాజు, అంగన్వాడీ టీచర్ టీ రాజమణి, ఆయా వినోద, పిల్లలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ప్రవేశాలు ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి మే 14 వరకు తొలి విడత ప్రవేశాలు
- ప్రిన్సిపల్ డా. డి. రాజు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి ,ఏప్రిల్ 15, తరంగాలు:** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. డి. రాజు తెలిపారు. డిగ్రీ ఆన్‌లైన్ సేవలు తెలంగాణ (దోస్త్) ద్వారా ఈ ప్రవేశాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, తమ కళాశాలలో బీఏ (కంప్యూటర్స్, జనరల్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (కంప్యూటర్స్), బీఎస్సీ (బీజెడ్‌సీ) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విభాగంలో 60 సీట్లు ఉండగా, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల దోస్త్ సంకేత సంఖ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేసముద్రం (2673) ద్వారా తొలి విడతలో ఏప్రిల్ 15 నుంచి మే 14 వరకు ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు సమయానికి దోస్త్ ద్వారా నమోదు చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కళాశాల యాజమాన్యం కోరింది.

# రోడ్డు నియమాలపై అవగాహన ర్యాలీ

- కరెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 15, తరంగాలు:**కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో వారు బాధ్యతాయుత పౌరులుగా మారడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని వంటి ముఖ్యమైన నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు మీద నడిచే వారు, వాహనదారులు ఇద్దరూ పరస్పరం జాగ్రత్తగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# తొర్రూర్ మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల నియామకం చేయండి

- కమిషనర్ వి శ్యాంసుందర్ కు బిఆర్ఎస్ కౌన్సిలర్ల వినతిపత్రం.



**తొర్రూర్ ఏప్రిల్ 15 తరంగాలు**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ 2019 ప్రకారం మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించగలరని భారత రాష్ట్ర సమితి కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ కమిషనర్ వి శ్యాంసుందర్ కు వినతి పత్రం అందజేశారు. కోఆప్షన్ సభ్యుల ఎన్నిక తక్షణమే నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి కౌన్సిలర్లు ఒకటో వార్డు భూసాని జయమ్మ ఉప్పలయ్య మూడవ వార్డ్ తూర్పాటి. రవి నాలుగో వార్డ్ పేర్ల జంపా ఏడవ వార్డు మాడుగుల భవానీ లత ఎనిమిదో వార్డ్ అల్లం శ్యామల 9వ వార్డు కిన్నెర కవితా సతీష్ 11వ వార్డు కర్నె నాగరాజు 12వ వార్డు పద్మ కిషన్ నాయక్ 15వ వార్డు చకిలేల. అలివేణి నాగరాజు. బిఆర్ఎస్ నాయకులు చకిలేల మణిరాజ్ భూసానీ.ఉప్పలయ్య సంయుక్తంగా వినతి పత్రం అందజేసి పరిపాలన విభాగంలో చట్టబద్ధంగా ఆప్షన్ సభ్యులను ఎన్నిక చేయాలని కోరినారు.

# కాంగ్రెస్ నాయకులు జావేద్ మృతి

- జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి
- నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాము



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# జావేద్ మృతి పట్ల టి జే ఎఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర సంతాపం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదంలో మహ్మద్ జావేద్ మృతి ఘటన కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని, ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత, సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ కొనియాడారు. ఈ సందర్భంగా జావేద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని,జావేద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

# కాజీపేట రైల్వే హాస్పిటల్ లో టిబి అవగాహన ర్యాలీ



**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 15,తరంగాలు :** టిబి ముక్త్ భారత్ అభియాన్ ఫేస్-2 కార్యక్రమంలో భాగంగా బుధవారం కాజీపేట రైల్వే స్టేషన్ లోని రైల్వే హాస్పిటల్ నందు టీబీ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా క్షయ నివారణ అధికారిని డాక్టర్ హిమబిందు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులకు , రైల్వే క్రింది స్థాయి ఉద్యోగులకు టీబీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హై రిస్క్ గ్రామాలలో మరియు పట్టణాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ మరియు 60 ఏళ్లు పైబడిన వారు, హెచ్ఐవీ ఎయిడ్స్ ఉన్నవారు, డయాబెటిస్ రోగులు, టీబీ కాంటాక్ట్, హెచ్ఐవీ ఎయిడ్స్ ఉన్నవారు, డయాబెటిస్ రోగులు, టీబీ కాంటాక్ట్ ఉన్న మొబైల్ ఎక్స్రే ద్వారా టిబి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది చీఫ్ డా. నిరంజన్, హెల్త్ ఇన్స్పెక్టర్ సురేష్, సిబ్బంది , జిల్లా టిబి కోఆర్డినేటర్లు కిరణ్ , నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ శ్రీనివాసు, సతీష్, హెల్త్ విజిటర్స్ అంజమ్మ,సునీత పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాటర్ కూలర్ జిరాక్స్ ప్రింటర్ వితరణ



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 15,(తరంగాలు ):**ప్రాథమిక పాఠశాల తిమ్మంపేటలో వారోరా కర్నూల్ పవర్ ప్లాంట్ సంస్థ వరంగల్, తిమ్మంపేట వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ పథకం క్రింద పాఠశాల విద్యార్థులకు వాటర్ కూలర్, జిరాక్స్ ప్రింటర్ అందచేశారు. ఈకార్యక్రమంలో సంస్థ అధికారులు అమరనాథ్, ఇతర అధికారులు, స్టాఫ్, గ్రామ సర్పంచ్ మండల రాకేష్, కుమార్, వెన్నెల టి మల్లయ్య కుంబోజి శ్రీనివాస్,అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చెర్మన్ టి. అనిత, ప్రధానోపాధ్యాయులు టి. తిరుమల్ రాజు, రామానుజం, చిన్నపు రెడ్డి, ఉషారాణి, సుమతి ఇతరులు హాజరు అయినారు.

# ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

- హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య
- టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 15,తరంగాలు** :ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య అన్నారు.టిబి ముక్త్ భారత్ అభియాన్ ఫేస్-2 కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో 100 నిక్షయ్ పోషణ కిట్లను వారి కార్యాలయంలో టీబీ పేషెంట్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య హాజరై టీబీ పేషెంట్లకు నిక్షయ్ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలంగా మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఫేస్ -2 లో భాగంగా 14 సంవత్సరాలు పైబడిన వారిని మరియు టీబీ లక్షణాలు ఉన్నట్లు అనుమానం ఉన్న వారిని కూడా మొబైల్ ఎక్స్రే ద్వారా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు, సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ ప్రసిడెంట్ పి బాలస్వామి రెడ్డి, సెక్రెటరీ హెచ్ ప్రభాకర్, కమిటీ సభ్యులు, సిబ్బంది వై భాస్కర్,సదానందం, విజయ కుమారి,,జిల్లా టిబి కోఆర్డినేటర్లు కిరణ్ , నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ శ్రీనివాసు, సతీష్, హెల్త్ విజిటర్స్ అంజమ్మ,సునీత పాల్గొన్నారు.

# రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో నెట్ బాల్ వరంగల్ జిల్లా అసోసియేషన్ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా తోట పూర్ణచందర్రావు,ఉపాధ్యక్షుడిగా జిల్లా.రమేష్ బాబు




**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15,(తరంగాలు)**
వరంగల్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలు "హ "సిటీ లోని ఇండోర్ స్టేడియంలో చైర్మన్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో జిల్లా అధ్యక్షుడిగా తోట పూర్ణచందర్రావు ఏపీసీఆర్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా కిల వరంగల్ కు చెందిన జిల్లా రమేష్ బాబు ఎన్నికయ్యారు."రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో క్రికెట్ కు ఉన్నంత ఆదరణ మిగతా ఏ స్పోర్ట్స్ లేవని ఇకపై నెట్ బాల్ ను కూడా దేశం గర్వించదగ్గలేదు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి నూతన కమిటీని అభినందిస్తూ మాట్లాడుతూ క్రీడల్లో నెట్ బాల్ రాణించాలని జాతీయస్థాయిలో రాణించాలని విద్యతోపాటు క్రీడలను సమానంగా రాణించాలని నెట్ బాల్ క్రీడను స్పోర్ట్స్ కోటాలో వినియోగించుకోవాలని రాజనాల శ్రీహరి కోరారు.

# ఇంటర్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, తరంగాలు**:ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డోర్నకల్ మైనారిటీస్ బాలికల ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థి నూలను బుధవారంన కలెక్టరేట్ యందు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులను మెడల్ మరియు ప్రశంసా పత్రంతో సన్మానించినారు ఈ సందర్భంగా ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రిన్సిపల్ దాసరి స్వప్నను మరియు అధ్యాపక బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫర్ ఉమెన్ ( ఫీఎంఔ) లో 1000 మార్కులకు గాను ఎస్కే హుమేరా 982, ఎస్.డి. రిజ్వానా 980 , ఎం .నవ్య 972, సమీనా పటాన్ 970 , ఎస్.కె రిజ్వానా 967 , అదేవిధంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్( మీూ) కోర్సు యందు ఎస్.కె షరీఫా 979, ఎస్కే సుమయ్య 971 మార్కులను సాధించినారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 500 మార్కులకు గాను మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫర్ ఉమెన్ యందు ఎస్. కే రిజ్వానా 490, ఎస్. డి. సన 489, ఎస్కే ఆశ 484 ,జెస్సికా 483 అదేవిధంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు యందు ఎస్.కె షాకీర 490, ఎస్. కే .సల్మా 490, ఎస్. డి. సభ 488 ,సాగరిక 486, ప్రసన్న 478 మార్కులతో కాలేజ్ టాపర్గా నిలిచి కలెక్టర్ గారి ద్వారా అభినందనలను అందుకున్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో, రెవెన్యూ అనిల్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాసరావు తో పాటుగా, కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ సరిత, డిప్యూటీ వార్డెన్ షహీన్, నజ్మా, ఎం.డి.ఇమాముద్దీన్ , ఏం.డి. అఖిల్లుళ్ల , ఎం.ఏ .వాజిద్, ఎస్.కె రజాలి, ఎం.డి. జాఫర్, ఎస్ .డి. అహ్మద్ , ఎస్.కె మహబూబ్, ఇక్బాల్, సత్తార్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మెడికల్ క్యాంపు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్.15, తరంగాలు:**ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఐ జి ఎల్ మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామంలో నేడు ఇండిన్ గోస్పాల్ లీగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి,ప్రజలతో మమేకమై వారికి బిపి చెక్ అప్ చేసి, వైద్య రిపోర్టును పరిశీలించి, అవసరమైన మందులను అందజేసిన కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు,అనంతరం సర్పంచ్, ఉప్పుసర్పంచ్ గారు డాక్టర్ అల్లం రమ గారిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లం రమ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఇండిన్ గోస్పాల్ లీగ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.సంస్థ నిర్వాహకులను రమ అభినందించారు.ఈ కార్యక్రమంలో మహమూద్ పట్నం గ్రామ సర్పంచ్ కట్ల ఎల్లయ్య,ఉప్పసర్పంచ్ ఏశబోయిన అమృత,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్, తౌర్య తండా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,సంస్థ సభ్యులు పాస్టర్ జెవి రత్నం,పాస్టర్ ఏంజిల్ మూర్తి,సిస్టర్ ఏంజెల్ (కౌసల్య) ,ఆర్.ఎం.పి రామపరపు శ్రీహరి, తదితరులు ఉన్నారు.

## చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ హెల్మెట్ పై అవగాహన బైక్ ర్యాలీ

• మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.15, తరంగాలు:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్, సర్కిల్ నుండి అండర్ బ్రిడ్జి, రైల్వే స్టేషన్ ,బస్టాండ్, నర్సంపేట రోడ్, మళ్లీ ఎమ్మార్వో ఆఫీస్ సర్కిల్ వరకు హెల్మెట్ల వాడకం చిన్నపిల్లల పాత్ర కచ్చితంగా హెల్మెట్లు ధరించి పిల్లలను బడికి పంపే క్రమంలో నియమాలు పాటించాలని, ప్రభుత్వ, ప్రైవేటు, విద్యా సంస్థలు, ఈరోజు జిల్లా విద్యాశాఖ, రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. స్వయాన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, వారి పాప, డీఎస్పీలు, రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ సిబ్బంది వారు వారి పిల్లలు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచారు,

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 15,(తరంగాలు ):** మండల కేంద్రంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారంగా వడ్లు,మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుల్ల మోహన్ రావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ లవణ్య శిరీష్ రెడ్డి హాజరై వరి, మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుల్ల మోహన్ రావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను సరైన ధరకు ప్రభుత్వానికి విక్రయించుకునేందుకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా రైతులు నేరుగా తమ వడ్లు, మక్కజొన్నలను ఇక్కడ విక్రయించుకోవచ్చని చెప్పారు.రైతులు ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తమ పంటలను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మెన్ తీగల కరుణాకర్ రావు, మంచాల ఎల్లయ్య, అన్నబోయిన బిక్షపతి, అన్నెపు అశోక్, షపెల్లి సర్పంచ్ సుభాష్, మాజీ సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ కొత్వాల్ కుమార్, మొగిలిపాక నర్సింగం ఏపీఎం కుమారస్వామి, సీసీ తార, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్, మహిళా సంఘాల సి ఎ లు, అధ్యక్షులు, నాయకులు, సంబధిత అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా కంటి దవఖాన బోర్డులు పెట్టొద్దు




• అర్హత కలిగిన డాక్టర్ ఉంటేనే కంటి దావకాన బోర్డులు పెట్టుకోవాలి
• కంటి వైద్య నిపుణుల ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే ఆప్టికల్ షాప్ ల వారు కంటి అద్దాలు ఇవ్వాలి
• అనధికారకంగా కంటి పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
• జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య

**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 15,తరంగాలు:** అర్హత కలిగిన కంటి వైద్య నిపుణుల ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే ఆప్టికల్ షాప్ ల వారు కంటి అద్దాలు తయారుచేసి ఇవ్వాలని
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆదేశించారు.బుధవారం హనుమకొండలోని ఆప్టికల్స్ షాపులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య తనిఖీ చేశారు .ఆప్టికల్స్ షాపులు కంటి దవఖాన బోర్డులు పెట్టుకోవడానికి వీలు లేదని అలాగే ఒకవేళ కంటి దవఖాన బోర్డులు ఉంటే తప్పనిసరిగా అర్హత కలిగిన డాక్టర్ ఉండాలని , క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.అర్హత కలిగిన కంటి వైద్యులు సూచించిన మేరకు కళ్ళజోడులు ఇవ్వాలి తప్ప అర్హత లేని వారు కంటి పరీక్షలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుని షాపులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఉచితంగా పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వబడతాయని బోర్డులు ప్రదర్శించకూడదన్నారు. ఈ తనిఖీలో స్టాటిస్టికల్ అధికారి ప్రసన్నకుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ జావేద్‌కు నివాళులు అర్పించిన తుమ్మల యుగంధర్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** బుధవారం జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మహ్మద్ జావీద్ ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ జావీద్ నివాసానికి వెళ్లి, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, జావీద్ మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ , సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్ , కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 15 (తరంగాలు)** : కూసుమంచి అగ్నిమాపక కేంద్రం అధికారులు వేసవికాలంలో ప్రజలకు ప్రమాదాల నివారణ పై ఈనెల 14 వ తారీకు నుండి 20వ తారీకు వరకు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు వారు రూపొందించిన గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.



## మనబడి కార్యక్రమానికి ముచ్చింపుల తండాలో మంచి స్పందన



**నల్లబెల్లి, ఏప్రిల్ 15 తరంగాలు**
ముచ్చింపుల తండాలో నిర్వహించిన మనబడి కార్యక్రమంలో సర్పంచ్ మచ్చిక రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, అంగోత్ రమ, గ్రామ పెద్దలు శ్రిరాముల కోటేశ్వర్లు, అంగోత్ పూలసింగ్ పాల్గొన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మూడు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ప్రయివేట్ పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలలు పిల్లలకు సమగ్ర విద్యను అందిస్తున్నాయని తెలిపారు. "ప్రయివేట్ పాఠశాల వద్దు -- ప్రభుత్వ పాఠశాల ముద్దు" నినాదంతో అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

• జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ అర్సీ, ఏప్రిల్ 15' తరంగాలు** :ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు .బుధవారం ఆయన నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు . కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, లారీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఎక్కడైనా మిల్లుల సామర్థ్యం సరిపోకపోతే అదనపు మిల్లులను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి సర్టిఫికెట్ ఇచ్చే వరకు లోడింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వరి పంట పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల గురించి ప్రశ్నించగా, ఒక రైతు పంటపై పురుగుమందులు పిచికారీ చేసినప్పటికీ చివరి దశలో దోమ కాటు కారణంగా నష్టం వాటిల్లిందని వివరించారు. మరో రైతు నాలుగు ఎకరాలు కౌలు తీసుకుని, రెండు ఎకరాలు స్వంతంగా కలిపి మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశానని తెలిపారు. అనంతరం మండలంలోని జివ్విగూడెం గ్రామంలో ఉన్న శివ సాయి వినాయక రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం ,గన్నీ బ్యాగుల నిల్వ గదులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నామని మిల్ యజమాని రవీందర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వేగవంతంగా అన్ లోడ్ చేసుకోవాలని , ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల డీటీ దీపక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మిల్లుయజమాని రవీందర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి , రైతులు ఉన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం, 16 ఏప్రిల్, 2026



# విద్యార్థి దశనుంచే సత్ప్రవర్తన కలిగి ఉండాలి

• ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి.



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 15 (తరంగాలు) :** విద్యార్థిదశనుంచే ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలకేంద్రంలోని జేవీఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు 'అలైవ్..అరైవ్' కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో గొప్పగా రాణించాలన్నారు. ప్రస్తుత సమాజం మత్తుపదార్థాలపై మక్కువ చూపిస్తున్నారని, అది




నేరపూరితమైన ఆలోచనలకు దారితీస్తుందని, తద్వారా భవిష్యత్ నాశనం అవుతుందని అవగాహనకల్పించారు. విద్యార్థులుగా ఉన్నప్పుడు దేశసంపదగా వర్ణించబడే వారు...చెడు అలవాట్లవల్ల దేశ ద్రోహులుగా తయారు కావద్దని హితవుపలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బస్సు డ్రైవర్లకు పలు పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. కళాశాల యాజమాన్యం అనునిత్యం అప్రమత్తంగా ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, ఇతర సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



•వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 15,తరంగాలు** :రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. వరంగల్ నగరంలోని ఉర్స్ రంగాలీల మైదానం కూడలి వద్ద బుధవారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు, వాహనదారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.సురక్షిత డ్రైవింగ్‌కు సంబంధించిన నియమాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, ద్విచక్ర వాహనం నడిపించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు కూడా హెల్మెట్లు అందజేసి, రోడ్డు భద్రతపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని సూచించారు.అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, పోలీసు, రవాణా శాఖ అధికారులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేతపై రైతుల ఆగ్రహం

• నల్లబెల్లి శనిగరం క్రాస్ వద్ద హైవేపై రాస్తారోకో



**నల్లబెల్లి, ఏప్రిల్ 15 తరంగాలు :** మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేయడంతో నల్లబెల్లి మండలంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నల్లబెల్లి శనిగరం క్రాస్ వద్ద హైవేపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. కొనుగోళ్లు తిరిగి ప్రారంభించి వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఆశలు కలిగించినా, ప్రస్తుతం రైతులకు ఆవేదనగా మారింది. కనీస మద్దతు ధర 2400గా ప్రకటించినా ఆ ధరకు పంట అమ్ముకునే పరిస్థితి లేదని రైతులు తెలిపారు.పదిహేను రోజులు గడిచినా కేవలం రెండు లారీలు మాత్రమే కొనుగోలు చేయగా, మరికొన్ని లారీల



పంట కేంద్రం వద్దే పేరుకుపోయిందన్నారు. అధికారులు సమయానికి రాకపోవడంతో ఎండలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఎండ తీవ్రతతో పాటు అకాల వర్షాల ముప్పు పంట నాణ్యతపై ప్రభావం చూపుతుందని రైతులు చెప్పారు. ప్రారంభంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రభుత్వాన్ని నమ్మి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. రోజురోజుకు ఆందోళన పెరుగుతోందని తెలిపారు.రాస్తారోకో కారణంగా హైవేపై వాహనాలు నిలిచిపోగా, పోలీసులు చేరుకుని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

# మందుబాబులకు అడ్డాలుగా గ్రామీణ క్రీడా మైదానాలు



**నల్లబెల్లి,ఏప్రిల్ 15,తరంగాలు** : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం పల్లెల్లో క్రీడా మైదానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అయితే నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాలలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఇప్పుడు నిర్జీవంగా మారిపోయాయి. చుడటానికి క్రీడా ప్రాంగణం పేరుతో పెద్దపెద్ద బోర్డులు దర్శనమిస్తున్నాయి. కానీ ఆ బోర్డుల వెనకాల ఉన్న మైదానాల పరిస్థితి మాత్రం ముళ్ళ పొదలు పెరగడం తో పాటు మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. ఒకప్పుడు గ్రామం నుంచి ప్రపంచ స్థాయికి క్రీడాకారులను తీసుకెళ్లాలని ప్రభుత్వం సంకల్పంతో నిర్మించిన ఈ మైదానాలు ఇప్పుడు ఎవరికి అక్కర్లేని ఒక నిర్జీవ ప్రదేశాలుగా మారిపోయాయి. క్రీడలు అంటే ఆరోగ్యం కృషి క్రమశిక్షణ భవిష్యత్తు కానీ ఆ క్రీడలే గ్రామాల్లో కనిపించకుండా పోవడం యువతను ఆలోచింపజేస్తుంది.

### వ్యాయామం, యోగా అంటే పేర్లు మాత్రమే...

మండలంలోని ఏ గ్రామంలో చూసిన ప్రాక్టీస్ మాత్రం కనిపించదు పోలీసు, ఆర్మీ, సెక్యూరిటీ రిక్రూట్మెంట్ కోసం యువతకు అత్యవసరమైనరన్నింగ్, డ్రిల్స్, శరీర దారుఢ్యంచేయడానికి సరైన స్థలం కావాలి.కాని క్రీడా ప్రాంగణాలు ఇలా పాడైపోవడంతో యువత ప్రాక్టీస్ చేయలేక ఇబ్బంది పడుతున్నారు.భారతదేశం "యోగ గురువు" అనే పేరు ప్రపంచంలో గెలుచుకున్నా...గ్రామస్థాయిలో యోగ అంటే ఏమిటో తెలియని పరిస్థితి నల్లబెల్లి మండలంలో కొనసాగుతోంది.అందుకే మండలంలోని యువత, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."క్రీడా ప్రాంగణాలను యోగా కేంద్రాలుగా మార్చండి... వ్యాయామ గురువులను నియమించండి... గ్రామీణ యువతను మద్యపానపు ప్రమాదం నుండి కాపాడండి! అని అంటున్నారు.


### ముఖ్యమంత్రి వాగ్దానాలు ఎక్కడ?

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం, సౌకర్యాలు, ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీఇప్పటికీ అనేక వాగ్దానాలు అమలు కాలేదు.గ్రామాల క్రీడా మైదానాలు అధికారికంగా ప్రజలకు తెరిచి పెట్టి, శిక్షణా కేంద్రాలుగా మార్చాలన్న డిమాండ్ రోజు రోజుకూ గట్టిగా వినిపిస్తోంది.యువత ఒకటై ముందడుగు వేస్తే... క్రీడా ప్రాంగణాలు మళ్లీ బ్రతుకుతాయి.ప్రతీ గ్రామంలో కనీసం ఇప్పటికైనాక్రీడా ప్రాంగణాల శుభ్రపరిచే కార్యక్రమాలు,మైదానాల్లో లైట్లు, వాటర్, బెంచీలు, ట్రాక్‌లు ఏర్పాటు,యోగా గురువులు, వ్యాయామ కోచ్‌లు నియామకంఉదయం--సాయంత్రం శిక్షణ కార్యక్రమాలు, ప్రతి నెల గ్రామీణ క్రీడోత్సవాల నిర్వహణ లవంటిచిన్నచిన్న చర్యలతో గ్రామాల క్రీడా ప్రాంగణాలు మళ్లీ యువతకుఆరోగ్యం -- అభిలాష -- అవకాశాల కేంద్రాలుగామారతాయి.మైదానాలే మన యువత కు భవిష్యత్తు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు!



# హసన్ పర్తిలో డీసీసీబీ నూతన శాఖ

**హసన్ పర్తి, వరంగల్, ఏప్రిల్ 15** : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు హసన్ పర్తి నూతన శాఖ పిఏసిఎస్ హాసనపర్తి భవనంలో ప్రారంభానికి సిద్ధం అయింది. ఈ నూతన శాఖ ప్రారంభంతో హాసనపర్తి మండలంతో పాటు సమీప గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అవడంతో పాటు ఇప్పటివరకు బ్యాంకింగ్ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని అదిగమించి స్థానికంగానే సేవలు పొందే అవకాశం ఉంది. ప్రత్యేకంగా రైతులకు పంట రుణాలు, పశుసంవర్ధక రుణాలు, స్వయం ఉపాధి రుణాలు అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అదనంగా సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ వంటి సేవలు కూడా అందించనున్నారు. సభ్యులు, ఖాతాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బ్యాంకు అధికారులు సూచించారు. స్థానిక సహకార సంఘాలతో కలిసి పనిచేయడం ద్వారా ఈ శాఖ గ్రామీణాభివృద్ధికి దోహదపడనుందని, మొత్తానికి, ఈ శాఖ ప్రారంభం హాసనపర్తి ప్రాంతానికి ఆర్థిక పరంగా కొత్త ఊపుని తీసుకురానుందని పలువురు ఆశిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి




- నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నల్గొండ అర్బీ, ఏప్రిల్ 15, తరంగాలు** :రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పోలీస్, రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని, అలాగే నకిరేకల్ లో స్థలం చూపిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు.

నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు.అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65శాతం కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు.రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఐజి చౌహాన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇవ్వాలని నిర్ణయించగా ఇన్చార్జి మంత్రి, డిజిపి ల చేతుల మీదుగా వాటిని అందజేశారు.

కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవ్ పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని మంత్రి సందర్శించారు.



# వేసవిలో పిల్లలకు నీటి అవసరం ఎంత

- వయస్సు, వాతావరణం ఆధారంగా మారే అవసరం
- నీళ్లు తాగకపోతే వచ్చే సమస్యలు
- సహజ పానీయాలే ఉత్తమం



**డెస్క్, ఏప్రిల్ 15 (తరంగాలు ప్రతినిధి):** వేసవి కాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తగినంత నీరు తీసుకోవడం అత్యంత కీలకం. అయితే ప్రతి పిల్లవాడికి ఒకే మోతాదులో నీళ్లు అవసరం అని చెప్పలేమని వైద్యులు చెబుతున్నారు. వయస్సు, వాతావరణం, శారీరక చురుకుదనం, చెమట వంటి అంశాలపై నీటి అవసరం ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒకటి నుంచి నాలుగేళ్ల పిల్లలు రోజుకు సుమారు ఒక లీటరు నీళ్లు తాగాలి. అయిదు నుంచి తొమ్మిదేళ్ల పిల్లలు ఒకటిన్నర లీటర్లు, తొమ్మిది నుంచి పద్నాలుగేళ్ల పిల్లలు సుమారు రెండు లీటర్ల వరకు నీరు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. అయితే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఎక్కువగా ఆటలు ఆడినప్పుడు మరింత నీరు అవసరం అవుతుంది. కొంతమంది పిల్లలు నీళ్లు తాగడానికి ఇష్టపడకపోవడంతో మార్కెట్లో లభించే పానీయాలు ఇస్తున్నారు. కానీ వాటిలో అధిక చక్కెర, రసాయనాలు ఉండటంతో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దంత సమస్యలు, అధిక బరువు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ఇంట్లో తయారు చేసిన పండ్ల రసాలు ఇవ్వడం ఉత్తమం. పిల్లలు తరచుగా దాహం తెలియజేయకపోవచ్చు. కాబట్టి తల్లిదండ్రులు సమయానికి నీళు తాగించే అలవాటు చేయాలి. పుచ్చకాయ, ఖర్బూజ, నారింజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు ఇవ్వడం ద్వారా శరీరానికి తేమ అందుతుంది. వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే పిల్లల ఆరోగ్యాన్ని సురక్షితంగా కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో చిన్నారుల రక్షణకు జాగ్రత్తలు

- ఎండల ప్రభావం చిన్నారులపై ఎక్కువ
- చర్మ సంరక్షణలో తల్లిదండ్రుల బాధ్యత
- వడదెబ్బ నివారణకు ముఖ్య సూచనలు



**డెస్క్, ఏప్రిల్ 15 ( తరంగాలుప్రతినిధి):** వేసవి కాలం తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం ఏర్పడింది. పెద్దలతో పోలిస్తే పిల్లల చర్మం ఎంతో సున్నితంగా ఉండటంతో ఎండ ప్రభావం త్వరగా పడే అవకాశం ఉంది. అధిక వేడి, చెమట కారణంగా దద్దుర్లు, దురద వంటి సమస్యలు తరచుగా కనిపిస్తున్నాయి. వేసవిలో పిల్లలను శుభ్రంగా ఉంచడం అత్యంత ముఖ్యమైన అంశం. ప్రతిరోజూ గోరువెచ్చని నీటితో స్నానం చేయించడం ద్వారా శరీరంపై పేరుకుపోయిన చెమట తొలగి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. స్నానం అనంతరం మృదువైన లోషన్ లేదా క్రీమ్ ఉపయోగించడం వల్ల చర్మంలో తేమ నిల్వ ఉంటుంది. అలాగే పొడి చర్మం ఉన్న పిల్లలపై గట్టిగా రుద్దడం తప్పించాలి. దుస్తుల విషయంలో కూడా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. బిగుతైన దుస్తులు కాకుండా సడలైన పత్తి బట్టలు వేయడం మంచిది. ఇవి చెమటను పీల్చుకోవడమే కాకుండా శరీరానికి గాలి తగిలేలా చేస్తాయి. బయటకు వెళ్లేటప్పుడు టోపీ, గొడుగు వంటి రక్షణ చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పిల్లలను బయటకు తీసుకురాకుండా ఉండటం ఉత్తమం. వడదెబ్బ నుండి రక్షణకు పిల్లలకు తగినంత నీరు, ద్రవ పదార్థాలు ఇవ్వడం తప్పనిసరి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే వేసవిని సురక్షితంగా గడపవచ్చు. పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి తల్లిదండ్రుల బాధ్యతగా మారింది.

# అధికారుల నిర్లక్ష్యం రోడ్డెక్కిన రైతన్నలు

- మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని రాస్తారోకో
- మద్దతు తెలిపిన బిజెపి నాయకులు
- వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై భారీగా స్తంభించిన వాహనాలు
- రైతుల మక్కలు కాంటాలు పెట్టకుండా... ప్రవేట్ వ్యాపారస్తుల మక్కలు కాంటాలు పెట్టడంలో ఆంతర్యం ఏమిటి



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 15,తరంగాలు** : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది.అయితే అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నెలకొంది. మక్కల కొనుగోలు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ ముందు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. మార్క్ఫెడ్, సొసైటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్నలు కాంటాలు ఆలస్యం కావడం జరుగుతుందని రైతులు ఆరోపించారు. కాంటాలైన వాటిని తరలించడానికి ట్రాన్స్పోర్ట్ సమకూర్చకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలైన మొక్కజొన్నలను అన్లోడ్ చేయకుండా తిరిగి పంపిస్తున్నారని రైతులు మండిపడ్డారు. మొక్కజొన్నలు కొనుగోలు చేసేదాకా ధర్నా విరమించేది లేదని రైతులు రోడ్డుపై బైఠాయించారు. దీంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి కాంటాలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు నచ్చ చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.ప్రైవేట్ వ్యాపారస్తులు బయట నుండి మక్కలు తీసుకువచ్చి మార్కెట్లో పోసి అధిక మొత్తంలో కాంటాలు పెడుతున్నందున రైతుల మక్కలు కాంటాలు ఆలస్యం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపారస్తులు సొంత వాహనాలు పెట్టుకుని మక్కలు తరలిస్తుండడంతో వ్యాపారస్తుల కాంటాలు తొందరగా అవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఎవరో వ్యాపారస్తులు ఎవరో తెలుసుకొని రైతులను గుర్తించి మక్కలు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, వడ్డే దేవేందర్, మహిళా రైతు సొల్లేటి హైమావతి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం, 16 ఏప్రిల్, 2026


# రాయపర్తిలో ప్రత్యేక ఎక్సైజ్ చట్టం అమలు







- **అమలుకు శ్రీకారం చుట్టిన వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు**

**రాయపర్తి, ఏప్రిల్ 15,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ చట్టం ప్రకారం వైన్స్ దుకాణాలు కొనసాగతుంటే వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మాత్రం వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చట్టం అమల్లోకి తెచ్చినట్లు మండల ప్రజల ఆరోపిస్తున్నారు. వైన్ షాప్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకునే అధికారం ఎక్సైజ్ శాఖకు ఉంటుంది. కానీ రాయపర్తి లో మాత్రం వైన్స్ షాప్ యజమానుల ఆగడాలకు అంతే లేకుండా పోతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏకంగా మద్యం షాపు నే బెల్ట్ షాపులకు విక్రయించే గోదాముగా ఏర్పాటు చేసి, మద్యం బాటిళ్లకు ప్రత్యేకమైన స్టిక్కర్ వేసి, క్వార్టర్కు 20 రూపాయలు, ఆఫ్ కు 40 రూపాయలు, ఫుల్ బాటిల్ కు 80 రూపాయలు, బీరుకు 20 రూపాయల చొప్పున ఎమ్మార్పీ కంటే



అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నాల్లోనే జరుగుతుందనేది జగమెరిగిన సత్యం.తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ చట్టం ప్రకారం వైన్స్ షాపులు కొనసాగుతుంటే రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వైన్ షాప్ లకు ప్రత్యేక ఎక్సైజ్ చట్టం తీసుకువచ్చింది ఎవరనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఈ విషయంపై వర్ధన్నపేట ఎక్సైస్ సీఐ స్వరూప ను వివరణ కోరగా... రాయపర్తిలో నిర్వహించే వైన్ షాపులకు ప్రత్యేక ఎక్సైజ్ చట్టం అనేది ఏదీ లేదని..వైన్ షాప్ లను గోదాములుగా మార్చి బెల్ట్ షాపులకు మద్యం విక్రయించడం చట్ట ప్రకారం నేరమని అన్నారు.వైన్ షాప్ నుండి బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తే తప్పనిసరిగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# కర్నె ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



- యువనేత అరవింద్ చిత్రపటానికి నివాళులు
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- పరామర్శించిన వారిలో పలువురు పార్టీ ముఖ్య నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15తరంగాలు (ప్రతినిధి)**: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సోదరుడి కుమారుడు, యువ నేత కర్నె అరవింద్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) బుధవారం వారి నివాసానికి వెళ్లారు. మరణించిన అరవింద్ చిత్రపటానికి కేటీఆర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యువ నాయకుడిని కోల్పోవడం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కర్నె ప్రభాకర్ మరియు వారి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడారు. పుత్ర సమానుడైన సోదరుడి కుమారుడి మరణం కలిగించిన బాధను ఎవరూ భర్తీ చేయలేరని, అయితే ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన వారిని ఓదార్చారు. అరవింద్ పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉండేవారని, అతని మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్ తదితరులు అరవింద్ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. కర్నె ప్రభాకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అరవింద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని వారు కోరుకున్నారు.పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న కర్నె ప్రభాకర్ కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు హైదరాబాద్‌లోని పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పరామర్శకు తరలివచ్చారు. అరవింద్ మరణం పట్ల ఇప్పటికే పలువురు రాజకీయ ప్రముఖులు తమ సంతాపాన్ని ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా కూడా అరవింద్ చిత్రపటాన్ని షేర్ చేస్తూ అభిమానులు, కార్యకర్తలు నివాళులర్పిస్తున్నారు.యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించే అరవింద్ వంటి యువ నేతను కోల్పోవడం దురదృష్టకరమని నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని వారు స్మరించుకున్నారు. కేటీఆర్ పర్యటనతో కర్నె ప్రభాకర్ కుటుంబ సభ్యులకు కొంత ఉపశమనం లభించింది. పార్టీ అగ్ర నాయకత్వం తమ వెంటే ఉందనే ధైర్యాన్ని వారు పొందుతున్నారు. ఈ పరామర్శ కార్యక్రమం అనంతరం కేటీఆర్ అక్కడి నుండి బయలుదేరి వెళ్లారు.



# ఉచిత పథకాల రాజకీయాలు

- సంక్షేమమా లేక ఆర్థిక సంక్షోభమా




**ఏప్రిల్ 15 తరంగాలు ( ప్రతినిధి)**: ప్రస్తుత భారత రాజకీయాల్లో 'ఉచిత పథకాలు' అనేవి ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే అపరిమిత హామీలు ప్రజాస్వామ్య వ్యవస్థను విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం పేరుతో విద్యుత్, రవాణా, మరియు నగదు బదిలీ వంటి పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇవి అట్టడుగు వర్గాలకు కొంత ఊరటనిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ, వీటి వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలు దేశ ఆర్థిక పునాదులను కదిలిస్తున్నాయి. 2026 నాటికి అనేక రాష్ట్రాల అప్పులు ఆయా రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో ప్రమాదకర స్థాయికి చేరుకోవడం గమనార్హం.ఆర్థిక కోణంలో విశ్లేషిస్తే, ఉచిత పథకాల వల్ల ప్రభుత్వాలపై పడుతున్న భారం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల బడ్జెట్ ఏటా పెరుగుతూనే ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాల కల్పన, విద్యా సంస్థల నిర్మాణం మరియు ఉపాధి కల్పించే పరిశ్రమలపై పెట్టాల్సిన పెట్టుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఆదాయాన్ని సృష్టించే మార్గాల కంటే, కేవలం పంపిణీ చేసే మార్గాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల దీర్ఘకాలంలో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 'డెట్-టు-జిడిపి' నిష్పత్తి పెరుగుదలపై పలుమార్లు ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది.ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు మరియు కేంద్ర ఎన్నికల సంఘం సూచనలు ఉచిత పథకాలపై కొత్త మార్గదర్శకాల అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. సంక్షేమం వేరు, ఉచితాలు వేరు అని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు, ఉచిత విద్య మరియు నాణ్యమైన వైద్యం అనేది ప్రజల ప్రాథమిక హక్కు మరియు అది మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, కేవలం ఓట్ల కోసమే ఇచ్చే ఉచిత విద్యుత్ లేదా షరతులు లేని నగదు పంపిణీ వంటివి తక్షణ రాజకీయ లాభం కోసమే అని విమర్శలు వస్తున్నాయి. ఈ రకమైన ఉచితాల వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవడమే కాకుండా, రాష్ట్రాల క్రెడిట్ రేటింగ్ కూడా పడిపోయే అవకాశం ఉంది.

రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో ఇచ్చే హామీలకు నిధుల సేకరణ ఎలా చేస్తారో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఒక్కోసారి ఉచిత పథకాల అమలు కోసం ప్రభుత్వం ఇతర కీలక రంగాలైన వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టుల నిధులను దారి మళ్ళించాల్సి వస్తోంది. ఇది పరోక్షంగా అభివృద్ధిని కుంటుపరుస్తుంది. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి నగదు ఇవ్వడం కంటే, వారికి ఉపాధి కల్పించి స్వశక్తితో ఎదిగేలా చేయడం ద్వారానే దేశం ఆర్థికంగా పురోగమిస్తుంది. లేనిపక్షంలో, రాష్ట్రాలు దివాలా తీసే పరిస్థితి ఎదురవుతుందని శ్రీలంక లేదా పాకిస్తాన్ వంటి ఉదాహరణలను నిపుణులు గుర్తు చేస్తున్నారు.

ఉచితాల వల్ల ప్రజల్లో సోమరితనం పెరుగుతుందని, ఇది శ్రామిక ఉత్పాదకతపై ప్రభావం చూపుతుందని పారిశ్రామికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉచితంగా వస్తువులు లేదా నగదు లభించినప్పుడు, ప్రజలు కష్టపడి పనిచేయడానికి సుముఖత చూపకపోవచ్చు. ఇది పరోక్షంగా కార్మికుల కొరతకు మరియు వస్తువుల ధరల పెరుగుదలకు (ద్రవ్యోల్బణం) దారితీస్తుంది. సంక్షేమం అనేది ఆపదలో ఉన్న వారికి రక్షణగా ఉండాలి తప్ప, అది ఒక జీవన విధానంగా మారకూడదు. కష్టపడి పని చేసే వర్గాలపై పన్నుల భారం పెంచి, ఆ సొమ్మును ఉచితాలకు వెచ్చించడం సామాజిక అసమానతలకు దారితీస్తుంది.

సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో పారదర్శకత పెరిగినప్పటికీ, అర్హుల గుర్తింపులో ఇంకా లోపాలు ఉన్నాయి. ధనిక వర్గాలు కూడా ఉచిత సేవలను పొందడం వల్ల నిజమైన పేదలకు అందాల్సిన ఫలాలు అందడం లేదు. ఉచితాల వల్ల వచ్చే తాత్కాలిక సంతోషం కంటే, పిల్లల భవిష్యత్తుకు అవసరమైన నాణ్యమైన శిక్షణ మరియు పారిశ్రామికాభివృద్ధి ముఖ్యమని ప్రజలు గుర్తించాలి. ఓటు వేసేటప్పుడు కేవలం ఉచిత పథకాలను ప్రాతిపదికగా తీసుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్న పార్టీలకే ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఓటర్లపై ఉంది. తాత్కాలిక తాయిలాల కంటే శాశ్వత అభివృద్ధి మిన్న అని గ్రహించాలి. అభివృద్ధి చెందిన దేశాల అనుభవాలను గమనిస్తే, ఏ దేశమూ కేవలం ఉచిత పథకాలతో అభివృద్ధి చెందలేదు. విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు మౌలిక వసతులపై పెట్టుబడి పెట్టడం ద్వారానే అమెరికా, చైనా వంటి దేశాలు ఆర్థిక స్థిరత్వం సాధించాయి. మన దేశంలో కూడా సంక్షేమ పథకాలు కేవలం అత్యవసర వర్గాలకు మాత్రమే లక్ష్యంగా ఉంచి అమలు చేయాలి. రాష్ట్రాల ఆదాయ వనరులను పెంచుకోకుండా కేవలం అప్పులు తెచ్చి ఉచితాలు పంచడం అంటే భవిష్యత్ తరాల నెత్తిన తీరని భారం మోపడమే అవుతుంది. ఈ విధానం వల్ల భావి తరాలకు మనం సంపదను కాకుండా రుణాలను వారసత్వంగా ఇచ్చే ప్రమాదం ఉంది. ఉచిత పథకాలు మరియు దేశాభివృద్ధి మధ్య సమతౌల్యం సాధించినప్పుడే భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలవగలదు. రాజకీయ పార్టీలు స్వల్పకాలిక ఓట్ల కోసం దేశ భవిష్యత్తును పణంగా పెట్టకూడదు. పథకాల రూపకల్పనలో రాజకీయ నాయకులతో పాటు ఆర్థిక నిపుణుల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంక్షేమం అనేది పేదరిక సంకెళ్లను తెంచేదిగా ఉండాలి తప్ప, ప్రజలను ప్రభుత్వాలపై శాశ్వతంగా ఆధారపడేలా చేయకూడదు. అభివృద్ధి, ఉపాధి మరియు సామాజిక భద్రత కలగలిసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్య విజయం సాధ్యమవుతుంది.

ప్రభుత్వాలు మౌలిక వసతులపై ఖర్చు పెట్టినప్పుడు అది సంపదను సృష్టిస్తుంది, తద్వారా మరిన్ని ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉచితాల వల్ల సంపద తరిగిపోతుంది తప్ప కొత్తగా సృష్టించబడదు. ఈ సున్నితమైన అంశంపై మేధావి వర్గం మరియు సామాన్య ప్రజల మధ్య విస్తృత చర్చ జరగాలి. ఏ ఏ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, ఏవి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయి అనే దానిపై స్పష్టమైన వర్గీకరణ ఉండాలి. ఉచితాల సంస్కృతి నుండి బయటపడి, అభివృద్ధి సంస్కృతి వైపు అడుగులు వేయడం ద్వారానే దేశం సుస్థిరమైన పురోగతిని సాధిస్తుంది. సంక్షేమం అనేది అవసరానికి ఆసరాగా ఉండాలి, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా సాగాలి. ఈ రెండింటి మధ్య సన్నని గీతను దాటితే ఆర్థిక అరాచకం ఏర్పడుతుంది. రాష్ట్రాల మధ్య ఉచిత పథకాల పోటీ అనేది దేశ ఆర్థిక సమగ్రతకు సవాలుగా మారుతోంది. ఈ విషయంలో ఒక జాతీయ విధానం రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలు కూడా తాత్కాలిక ప్రయోజనాల కంటే దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షించి తమ తీర్పును ఇవ్వాలి. అప్పుడే మనం భావి తరాలకు గర్వించదగ్గ, ఆర్థికంగా బలమైన భారతదేశాన్ని అందించగలం.